క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పెర్కిట్(ఆర్మూర్): మాక్లూర్ మండలానికి చెందిన ఎస్సీ కమ్యూనిటీ నాయకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రభుత్వ బడి పనుల పరిశీలన



మాక్లూర్: మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను గురువారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పరిశీలించారు. మాక్లూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవనానికి ప్రభుత్వం రూ: 4కోట్ల 70లక్షల నిధులు మంజూరు చేయగా, ఎమ్మెల్యే బిగాల, అతని సోదరుడు మహేష్‌గుప్తాలు ఒక కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. పాఠశాల ప్రహరీ, ఇతర పనులకు మరో రూ: 50 లక్షలు ఇవ్వనున్నట్లు వారు వెల్లడించారు. గ్రామస్తులు మాజీ సర్పంచ్ రాజు, నర్సయ్య ఉన్నారు.

రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్లు నడపొద్దు



నందిపేట్(ఆర్మూర్): కేజ్‌వీల్ ట్రాక్టర్లు రోడ్లపై నడపొద్దని, నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు. ఈమేరకు మండలంలోని వన్నెల్ కే, సిద్దాపూర్, జోర్పూర్ గ్రామాలలో ఆయన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎవరైనా రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్ నడిపినట్లయితే 8712659758 నంబరుకు సమాచారం అందించాలని ఎస్‌ఐ పేర్కొన్నారు.

వ్యవసాయ కూలీలకు కనీస వేతనం చెల్లించాలి



కమ్మర్‌పల్లి: వ్యవసాయ కూలీలకు దినసరి కనీస వేతనం రూ.600 చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అశోక్, బాలయ్య డిమాండ్ చేశారు. కమ్మర్‌పల్లిలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో అన్ని పనులు చేస్తూ చాలీచాలని వేతనాలతో కూలీలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

నియామకం..

ఎడపల్లి(బోధన్): బీజేవైఎం బోధన్ నియోజకవర్గ కో కన్వీనర్‌గా మండలానికి చెందిన సూర్య కిరణ్‌ను నియమించినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి తెలిపారు. నియామక పత్రాన్ని గురువారం సూర్య కిరణ్‌కు ఆయన అందజేశారు. నాయకులు శ్రీధర్, యోగేష్, కమలాకర్ తదితరులు ఉన్నారు.

మోర్తాడ్ విస్తారక్‌గా..



కమ్మర్‌పల్లి/మోర్తాడ్: మోర్తాడ్ మండలానికి బీజేపీ విస్తారక్‌గా తమిళనాడుకు చెందిన మోహన్‌జీ నియమితులయ్యారు. గు రువారం ఆయన మోర్తాడ్‌కు రాగా పార్టీ శ్రేణు లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జిలతో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ తెలంగాణాలో అధికార మే లక్ష్యంగా గ్రామస్థాయిలో కార్యకర్తలు ఏ విధంగా పని చేయాలో దిశానిర్దేశం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు పుప్పాల నరేష్, నాయకులు జైడి గంగారెడ్డి, ప్రకాష్, భోగ దేవేందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పోలీసుల బందోబస్తు

ఖలీల్‌వాడి: నగరంలో గురువారం బక్రీద్, తొలి ఏకాదశి పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోస్తు నిర్వహించారు. బందోబస్తు ఏర్పాట్లను ఏసీపీ కిరణ్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ బందోబస్తులో ఎస్‌హెచ్‌వో విజయ్ బాబు, ఎస్సైలు సందీప్, శ్రావణ్‌కుమార్, పూర్ణేశ్వర్, సాయికుమార్ గౌడ్ ఉన్నారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు



మాక్లూర్ విఠలేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

మాక్లూర్/ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/బోధన్/బోధన్‌టౌన్/ఎడపల్లి/నవీపేట: ఆలయాల్లో గురు వారం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బో. దన్ నియోజకవర్గాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. మాక్లూర్‌లోని రుక్మిణీ పాండురంగా విఠలేశ్వర ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణే ష్‌గుప్తా, అతని సోదరుడు మహేష్‌గుప్తా ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆయా గ్రామాల్లోని విఠలేశ్వర, పాండురంగ, వేంకటేశ్వర, సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎడపల్లి మండలంలోని జానకంపేటలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామిని పల్లకిలో ఊరేగించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవీపేట మండలంలోని యంచ గ్రామ శివారులోని కొండపై గల విఠలేశ్వరాలయంలో వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, పూజలు చేశారు. నేడు శుక్రవారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



బోధన్‌లోని వేంకటేశ్వర ఆలయంలో..



ఆర్మూర్‌లోని సాయిబాబా ఆలయంలో..

ఆషాఢమాసం గోరింటాకు వేడుకలు

బోధన్: ఆషాఢ మాసం తొలి ఏకాదశి పర్వదిన్నాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వేంకటేశ్వర కాలనీలో మహిళలు తమ సౌభాగ్యంగా భావించే గోరింటాకు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాలనీ కూడలికి మహిళలు తరలి వచ్చి, అరచేతికి గోరింటాకు పెట్టుకున్నారు.





రుద్రూర్ విఠలేశ్వరాలయంలో..



చందూర్‌లో..



యంచలో భజనలు చేస్తున్న భక్తులు



యంచ విఠలేశ్వరాలయంలో..





జానకంపేట లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు.. పాల్గొన్న భక్తులు..

ఘనంగా బక్రీద్ వేడుకలు





ఆర్మూర్‌లో ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి.. జానకంపేటలో ముస్లింల ప్రార్థనలు

ఆర్మూర్/మాక్లూర్/రుద్రూర్/ఎడపల్లి/బోధన్ టౌన్/బాల్కొండ/కమ్మర్‌పల్లి: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గురువారం బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లిం మత పెద్దలు సందేశాన్నిస్తూ.. బక్రీద్ త్యాగానికి ప్రతీక అని అన్నారు. అనంతరం వారు ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆర్మూర్‌లోని ఈద్గా వద్ద ముస్లింలతో కలిసి ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాక్లూర్‌లో ముస్లింలతో కలిసి ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పాల్గొన్నారు. బోధన్‌లో ముస్లింలకు ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ ప్రేమ్‌కుమార్, ప్రజాప్రతినిధులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.





మోర్తాడ్‌లో బక్రీద్ సందేశం ఇస్తున్న మత గురువు.. బోధన్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసులు





కమ్మర్‌పల్లిలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు.. రెంజర్లలో ఈద్గా వద్ద..

తప్పుంటే బహిరంగ చర్చకు పిలవండి

వేల్పూర్: భట్టాపూర్ క్వారీ విషయంలో అన్ని ఆధారాలతో సహా నిరూపించామని, ఏదైనా తప్పు ఉంటే బహిరంగ చర్చకు పిలవాలని బీజేపీ బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కనగారి మోహన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రిపై ఆరోపణలు తప్పు అయితే అదే క్వారీలో మీ ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని, సంబంధించిన అధికారులని పిలిచి నిరూపించుకోవాలని కోరారు. మీరు కమీషన్లు తీసుకోకపోతే వేల్పూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో నాణ్యత లోపం ఉన్నదని మా ఎంపీ సందర్శించడానికి వస్తే ఎందుకు అడ్డుకున్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. త్వరలోనే బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్తారు. పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి, నర్సారెడ్డి, సీనియర్ నాయకులు పన్నల రాజేశ్వర్, యాల్ల రమేష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సచిన్ తదితరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మోహన్

రెంజల్(బోధన్): మండలంలోని నీలా గ్రామంలో బీజేపీ నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. తమిళనాడు నుండి వచ్చిన ఆర్‌కే మనివన్నన్, రాష్ట్ర నాయకుడు వడ్డి మోహన్‌రెడ్డిల అధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యోగేశ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రైతుల రిలే దీక్షలు



రెంజల్‌లో రిలే దీక్షలు చేస్తున్న రైతులు

రెంజల్(బోధన్): ధ్వంసమైన రోడ్లను బాగు చేయించాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలో రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం రెండోరోజు కొనసాగాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు పనులను ప్రారంభించే వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా చేపడుతున్న దీక్షలకు నాయకులు సహకరించాలని కోరారు. రైతులు వెంకటి, శ్రీనివాస్, నర్సయ్య, చుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధిపొందాలనే అబద్ధాలు ప్రచారం

కమ్మర్‌పల్లి: బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఇతర పార్టీల నాయకులు రాబోయే ఎన్నికల్లో లబ్ధిపొందాలనే ఉద్దేశ్యంతో మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రేగుంట దేవేందర్ మండిపడ్డారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఆయన చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకులకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. సర్పంచ్ స్వామి, పీఏసీఎస్ చైర్మన్ కుంట ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్, నాయకులు చిన్నారెడ్డి, అనిల్, హరీష్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

మంత్రిపై ఆరోపణాలు చేస్తే ఊరుకోం.

బాల్కొండ: మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై నిరాధర ఆరోపణాలు చేస్తే ఊరుకునేది లేదని డీసీసీబీ డైరెక్టర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి హెచ్చరించారు. మెండోరాలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనంతగా అభివృద్ధి పనులు చేపడుతున్న మంత్రిపై కావాలనే బురద జల్లె రాజకీయాలను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్నాయన్నారు. మంత్రిపై ఆరోపణాల్లో నిజముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. జెడ్పీటీసీ తలారి గంగాధర్, బీఆర్‌ఎస్ నాయకులు కమాలకర్, నవీన్, సాయిరెడ్డి, మచ్చర్ల రాజారెడ్డి, యెలుగు గోపాల్ తది తరులు పాల్గొన్నారు.



మెండోరాలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

అవినీతి పాలనను అంతమొందించాలి





అంకాపూర్‌లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేస్తున్న బీజేపీ నాయకులు.. ఆర్మూర్‌లో..

పెర్కిట్(ఆర్మూర్): రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలనను అంతమొందించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. దేశం బాగుపడాలంటే బీజేపీకి ప్రజలు మద్దతు పలకాలని కోరారు. తొమ్మిదేళ్లలో ప్రధాని మోదీ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. నాయకులు రాజేందర్, నరేష్ చారి, కోల రమేష్, బొర్రయ్య, ఎం గంగాధర్, రవిరాజ్, చందు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రధాని ప్రాధాన్యం

ఆర్మూర్‌టౌన్: పేదల అభివృద్ధికి ప్రధాని మోదీ ప్రాధాన్యం ఇస్తున్నారని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కంచెట్టి గంగాధర్ అన్నారు. ఆర్మూర్‌లో గురువారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్న కరపత్రాలను అందజేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు అనిల్‌కుమార్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యమాద్రి భాస్కర్, ఆకుల శ్రీనివాస్, కవితపోశెట్టి పోల్కం వేణు, విజయ్‌గుర్రం, కల్లిగోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను అన్ని విధాలుగా అణగదొక్కుతున్నారు



పెర్కిట్(ఆర్మూర్): ప్రభుత్వాలు మాదిగలను విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థికంగా ఎదగకుండా అన్ని విధాలుగా అణగదొక్కుతున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో గురువారం ఎమ్మార్పీఎస్ జిల్లా మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో ముందున్న మాదిగలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వ మంత్రివర్గంలో ఎక్కడ చోటు లేదన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ జరగకుండా రాజకీయ, అధికార పలుకుబడి ఉన్న మాలలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మాలలు 2004లో తమ కులానికి చెందిన జడ్జి ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను రద్దు చేయించారని ఆరోపించారు. హైదరబాద్‌లో జులై చివరి వారంలో ఎస్సీ వర్గీకరణను సాధించుకోవడానికి నిర్వహించే జాతీయ మహాసభను మాదిగలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎస్‌పీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జీ నాగభూషణ్, సీనియర్ నాయకులు మైలారం బాలు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కనక ప్రమోద్, రాజేష్, విప్లవ్, క్రాంతి, మంద ప్రభాకర్, సంజీవ్ పాల్గొన్నారు.

రైతుల ముసుగులో రాజకీయాలు సరికాదు

రెంజల్(బోధన్): రైతుల ముసుగులో రాజకీయాలు చేయడం సరికాదని మండల బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. రెంజల్ సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనివార్య కారణాల వల్ల కాంట్రాక్టర్ మృతి చెందడంతో పనులు నిలచిపోయాయని పేర్కొన్నారు. బీజేపీ కిసాన్ మోర్చ పేరుతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రోడ్డు తాత్కాలిక మరమ్మతులకు ఎమ్మెల్యే షకీల్ రూ. 20లక్షలు మంజూరు చేశారని తెలిపారు. శుక్రవారం నుంచి పనులు ప్రారంభిస్తున్నట్లు వివరించారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కమ్మర్‌పల్లి/మోర్తాడ్: ముదిరాజ్ కులస్తులపై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మోర్తాడ్‌లో ముదిరాజ్ కులస్తులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం కేసీఆర్ కౌశిక్‌రెడ్డిని పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు జక్కం అశోక్, జిల్లా అధ్యక్షుడు కరాటే రమేష్, ఉపాధ్యక్షుడు బైరి శ్రీధర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ముదిరాజ్‌లు

మధ్యప్రదేశ్‌కు తరలిన భక్తులు



ఆర్మూర్‌టౌన్: మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గురువారం నిర్వహించిన చంద్రబిందు మహారాజ్ జయంతి వేడుకలకు ఆర్మూర్‌కు చెందిన భక్తులు తరలివెళ్లారు. వారిలో భక్తులు సుమన్, రామాగౌడ్, రమణ, గంగాధర్, చక్రవర్తి, కిషన్, భోజన్న, రాజయ్య తదితరులు ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – ఆదిపురుష్ (3డీ–తెలుగు) – 11.45, 06.00, 9.4; అశ్విన్స్ (తెలుగు) – 3.30
- స్క్రీన్-2 – ఎస్‌పీవై (తెలుగు) – 10.50, 1.45, 4.40, 07.35, 10.30
- స్క్రీన్-3 – సత్యప్రేమ్‌కీ కథ (హిందీ) – 10.00, 4.10, 10.20; సామజవరగమన – 1.10, 7.20
- స్క్రీన్-4 – సామజవరగమన – 3.40

సంక్షిప్తం

మాందాపూర్‌లో రక్తదాన శిబిరం

మాక్లూర్: మండలంలోని మాందాపూర్ గ్రామంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 54మంది యువకులు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, మండల అధ్యక్షుడు గున్నం గంగారాం, సర్పంచ్ సులోచన, రామకృష్ణ, రవి పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఎస్సైకి సన్మానం

నవీపేట: సీఐగా పదోన్నతి పొందిన ఎస్సై రాజారెడ్డిని గురువారం అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు సన్మానించారు. సమితి ప్రతినిధులు రామాగౌడ్, కాంతంరెడ్డి, సంజీవ్‌రెడ్డి, గంగాధర్ యాదవ్, నూనెశ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామంలో గురువారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఉప సర్పంచ్ సుద్దపల్లి నర్సయ్య అందజేశారు. నాయకులు రాజారెడ్డి, దేవారెడ్డి పాల్గొన్నారు.

బాల్కొండలో..



బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన బండిపెద్ద మల్లయ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో అతడికి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చేయించుటకు కావల్సిన రూ.3 లక్షల ఎల్‌వోసీని గురువారం బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి అందజేశారు. నాయకులు విద్యాసాగర్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి

కమ్మర్‌పల్లి/వేల్పూర్/బోధన్‌టౌన్(బోధన్): తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ ఇటీవల మృతిచెందారు. గురువారం కమ్మర్‌పల్లి, వేల్పూర్, బోధన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా మండలాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

కమ్మర్‌పల్లి: ఏర్గట్లకు చెందిన కొటూర్ శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గురువారం ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించి, రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు.

ఆర్థిక చేయూత

పెర్కిట్(ఆర్మూర్): నందిపేట మండలం వెల్మల్ గ్రామానికి చెందిన ఆకుల ప్రగత్, మయూరి దంపతుల కుమార్తె ఆధ్యా పుట్టిన రోజు సందర్భంగా గురువారం వారు ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు సుకన్య సంవృద్ధి యోజన పథకం కింద రూ. 12వేలు పోస్టల్ అకౌంట్‌లో జమ చేశారు. అలాగే 15సంవత్సరాల పాటు తమవంతుగా రూ. 12వేలు అకౌంట్‌లో జమచేస్తామనివారు పేర్కొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూధన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాయిబాఫ్ : 7997958181
ఆర్మూర్ ఎ. శివ : 9848956776
బోధన్ పి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899